*No. of Printed Pages : 10*

**SAE-104**

# 2017

# INDIAN ECONOMY & AP ECONOMY

## PAPER III

*Time : 3 hours* *Maximum Marks : 150*

---

***Instructions :***

*(i) The question paper is in three sections. The candidate has to write answers to 15 questions with 5 questions compulsorily from each section. Each question carries 10 marks.*

*(ii) Enough space is available in the Answer Sheet for writing all answers. There is no provision for additional Answer Sheets.*

*(iii) The candidate has to write his answers in the medium chosen by him only. If there is any deviation from paper to paper or part of the paper, the candidature would become invalid.*

*(iv) Underlining or highlighting or putting special marks in answers would make the Answer Sheet invalid. Writing in different inks would also make the paper invalid. Candidates must use either blue or black ink only. Otherwise, the paper will be treated as invalid.*

*(v) Though the paper in English is taken as standard for valuation under normal circumstances, if necessary, a balanced view would be taken after comparing English and Telugu versions.*

**సూచనలు :**

(i) ప్రశ్న పత్రములో మూడు భాగములు ఉన్నవి. అభ్యర్థి ప్రతి భాగము నుండి తప్పనిసరిగా 5 ప్రశ్నలు చొప్పున, మొత్తము 15 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయవలెను. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు ఉంటాయి.

(ii) సమాధాన పత్రములో అన్ని జవాబులు వ్రాయుటకు తగిన స్థలము కలదు. అదనపు సమాధాన పత్రము ఇచ్చు సౌకర్యము లేదు.

(iii) అభ్యర్థి తాను ఎన్నుకొన్న మాధ్యమములోనే జవాబులు వ్రాయవలెను. ఒక ప్రశ్న పత్రము మరియు ఇంకొక ప్రశ్న పత్రముల మధ్య కానీ లేక ఒకే ప్రశ్న పత్రములో కానీ, రెండు వేరు వేరు భాషలలో వ్రాసినట్లైతే, జవాబు పత్రము మదింపు చేయబడదు.

*(iv)* *జవాబుల క్రింద గీత గీసినా లేక హైలైట్ చేసినా లేక ఏదైనా ప్రత్యేకమైన గుర్తు పెట్టినా, జవాబు పత్రము మదింపు చేయబడదు. అదే విధముగా జవాబులు వేరు వేరు రంగుల సిరాతో కూడా వ్రాయరాదు. కేవలము నీలి రంగు సిరా కానీ లేక నల్ల సిరా కానీ మాత్రమే వాడవలెను. లేనిచో జవాబు పత్రము మదింపు చేయబడదు.*

*(v)* *ప్రశ్న పత్రము మదింపు చేయునపుడు ఆంగ్లము లోని పత్రమును ప్రామాణికముగా తీసుకొన్నప్పటికీ, అవసరం అయితే ఆంగ్లములోని మరియు తెలుగు లోని పత్రములను పరిశీలించి, సంతులనాత్మక నిర్ణయము తీసుకొనబడుతుంది.*

## SECTION I
## భాగము I

**1.** (a) Discuss the nature of sectoral contribution of income to national income of India since independence. Also examine whether the changes in sectoral contribution to national income of India followed Kuznets-Clark hypothesis.

**OR**

(b) What is human development ? Discuss the importance and measurement of Gross National Happiness Index.

**(అ)** భారత దేశములో స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుండి, జాతీయ ఆదాయానికి, వివిధ రంగాల ద్వారా వచ్చే ఆదాయ స్వభావాన్ని గురించి చర్చించి, రంగాల వారీగా జాతీయ ఆదాయములో మార్పులు, కుజ్ నెట్స్ – క్లార్క్ పరికల్పనకు అనుగుణముగా ఉన్నాయా లేదా తెలుపండి.

**లేక**

**(ఆ)** మానవాభివృద్ధి అనగానేమి ? స్థూల జాతీయ సంతోష సూచిక యొక్క ప్రాధాన్యతను మరియు దాని కొలతను గురించి చర్చించండి.

2. (a) "The aim of economic reforms in India is to improve the competitiveness and efficiency of domestic industry and pave the way for achieving high rate of economic growth." Discuss.

**OR**

(b) Describe the salient features of National Manufacturing Policy and also the critical role of manufacturing sector in employment generation.

(అ) "భారత దేశంలో ఆర్థిక సంస్కరణల ఉద్దేశ్యము, దేశీయ పరిశ్రమలో పోటీ తత్వాన్ని మరియు సామర్థ్యాన్ని పెంచడము ద్వారా ఎక్కువ ఆర్థిక వృద్ధి రేటును సాధించడానికి మార్గము సుగమము చేయడమే." చర్చించండి.

**లేక**

(ఆ) జాతీయ ఉత్పాదక విధానపు ప్రధాన అంశములను మరియు ఉపాధి కల్పనలో, ఉత్పాదక రంగపు కీలక పాత్రను వివరించండి ?

3. (a) According to the Economic Survey 2016 – 17, Universal Basic Income (UBI) aims at achieving Mahatma Gandhi's objective of "wiping every tear from every eye". In this backdrop, explain the concept of UBI and discuss how it is expected to achieve the stated objective.

**OR**

(b) What is relative poverty ? What are the reasons for its presence in India ? Explain the Gini-coefficient and Lorenz curve methods of measuring relative poverty.

(అ) ఆర్థిక సర్వే 2016 – 17 ప్రకారము, సార్వత్రిక ప్రాథమిక ఆదాయపు (UBI) లక్ష్యము, "ప్రతి కంటి లోని నీరు తుడవటము" అనే మహాత్మా గాంధీ యొక్క ఉద్దేశ్యాన్ని సాధించడమే. ఈ నేపథ్యములో సార్వత్రిక ప్రాథమిక ఆదాయపు (UBI) భావనను వివరించి, అది తెలుపబడిన లక్ష్యాన్ని ఏ విధముగా సాధించగలదో చర్చించండి ?

**లేక**

(ఆ) సాపేక్ష పేదరికము అనగానేమి ? భారత దేశములో సాపేక్ష పేదరికము ఉండటానికి గల కారణాలను తెలుపండి ? సాపేక్ష పేదరికాన్ని కొలిచేందుకు ఉపయోగించే జీని-గుణకము మరియు లోరేంజ్ వక్ర రేఖ పద్ధతులను వివరించండి ?

4. (a) What are the objectives of the demonetization policy announced by the Central Government on 8th November, 2016 ? Discuss its impact on various sectors and various categories of people in the society. Analyse its scope for cashless economy in the near future.

**OR**

(b) Critically analyse the causes and consequences of India's public debt relating to the period from 1991 till date.

(అ) 8వ నవంబర్, 2016 నాడు కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన, "పెద్ద నోట్ల రద్దు" విధానపు ముఖ్య ఉద్దేశ్యములు ఏవి ? వివిధ రంగాలపై మరియు వివిధ వర్గాల వ్యక్తులపై, దాని ప్రభావాన్ని చర్చించండి ? సమీప భవిష్యత్తులో, సంపూర్ణ నగదు రహిత ఆర్థిక వ్యవస్థకు కల అవకాశాన్ని చర్చించండి ?

**లేక**

(ఆ) 1991 నుండి ఇప్పటి వరకు మధ్య గల కాలమునకు సంబంధించి, భారత దేశపు ప్రజా అప్పు (పబ్లిక్ డెట్) కి కారణములు మరియు దాని యొక్క పరిణామములను విమర్శనాత్మకముగా విశ్లేషించండి ?

5. (a) "Selfish attitude of human beings is the sole cause of environmental degradation." Discuss.

**OR**

(b) Discuss the nature and importance of Public-Private Partnership (PPP) in health care and basic education in India.

(అ) "మానవుల స్వార్థ పరత్వం పర్యావరణము క్షీణించడానికి ప్రధాన కారణము." చర్చించండి.

**లేక**

(ఆ) భారత దేశంలో ఆరోగ్య సంరక్షణ మరియు ప్రాథమిక విద్యలకు సంబంధించి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యముల (PPP) యొక్క స్వభావాన్ని మరియు ప్రాముఖ్యాన్ని వివరించండి ?

## SECTION II

## భాగము II

**6.** (a) Explain the reasons for constituting a land committee under the chairmanship of Sri Koneru Ranga Rao in the year 2004 and bring out its recommendations related to land reforms in Andhra Pradesh.

**OR**

(b) Discuss the evolution of tenancy reforms in Andhra Pradesh and also explain the main features of the Andhra Pradesh (Andhra Area) Tenancy Act, 1956 including the amendments to the Act.

(అ) 2004వ సంవత్సరములో శ్రీ కోనేరు రంగా రావు నేతృత్వములో భూ కమిటీని నియమించడానికి గల కారణములు మరియు భూ సంస్కరణలకు సంబంధించి ఆ కమిటీ చేసిన సిపార్సులను తెలియచేయండి ?

**లేక**

(ఆ) ఆంధ్ర ప్రదేశ్ లో కౌలు సంస్కరణల పరిణామ క్రమాన్ని గురించి చర్చించి, ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతము) కౌలు చట్టము, 1956 లోని ప్రధానాంశాలను (ఆ చట్టమునకు జరిగిన సవరణలతో సహా) వివరించండి ?

**7.** (a) Discuss the structural composition of Andhra Pradesh's economy in terms of Gross Value Added (GVA) at current and constant basic prices (2011 – 12 base) from 2014 – 15 to 2016 – 17.

**OR**

(b) "SERP has been playing an important role in reducing rural poverty in Andhra Pradesh." Discuss.

(అ) 2014 – 15 నుండి 2016 – 17 సంవత్సరాల కాలములో, ప్రస్తుత మరియు స్థిర ప్రాథమిక ధరలలో (2011 – 12 మూలము/బేస్) స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ ఏడ్డెడ్) దృష్ట్యా, ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ యొక్క నిర్మాణగత నిర్మితిని గురించి చర్చించండి ?

**లేక**

(ఆ) "ఆంధ్ర ప్రదేశ్ లో గ్రామీణ పేదరికాన్ని తగ్గించేందుకు, సెర్ప్ (SERP) సంస్థ ప్రధాన భూమిక పోషిస్తుంది." చర్చించండి.

8. (a) Evaluate the programmes/schemes initiated by the Andhra Pradesh Government to achieve women empowerment.

**OR**

(b) Critically evaluate the nature of occupational structure in Andhra Pradesh.

(అ) స్త్రీ సాధికారత సాధించేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తలపెట్టిన కార్యక్రమాలు/పథకాలను మూల్యాంకనము చేయండి ?

**లేక**

(ఆ) ఆంధ్ర ప్రదేశ్ లో వృత్తి వారీ నిర్మితి స్వభావాన్ని విమర్శనాత్మకముగా మూల్యాంకనము చేయండి ?

9. (a) In the context of the financial situation of Andhra Pradesh after reorganization, discuss the nature and extent of Central assistance provided to Andhra Pradesh.

**OR**

(b) Discuss the sources and trends in revenue of the Andhra Pradesh Government before and after reorganization for the period 2011 – 12 to 2016 – 17.

(అ) పునర్వ్యవస్థీకరణ తరువాత ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక పరిస్థితి సందర్భములో, ఆంధ్ర ప్రదేశ్ కు అందిన కేంద్ర సహాయము యొక్క స్వభావము గురించి మరియు ఏ మేరకు సహాయము అందింది అనే విషయము గురించి చర్చించండి ?

**లేక**

(ఆ) పునర్వ్యవస్థీకరణకు ముందు మరియు తరువాత, 2011 – 12 నుండి 2016 – 17 మధ్య గల కాలములో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము యొక్క రాబడి మార్గాలు మరియు రాబడి ధోరణులను గురించి చర్చించండి ?

**10.** (a) List out the monitorable targets of the $11^{th}$ Five Year Plan of Andhra Pradesh State. Also explain the pattern of resource allocation in the $10^{th}$ and $11^{th}$ Five Year Plans of Andhra Pradesh.

**OR**

(b) Explain the important features of the proposed strategy of Andhra Pradesh to achieve sustainable development goals by 2030.

(అ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రపు 11వ పంచ వర్ష ప్రణాళిక యొక్క పర్యవేక్షిత (మానిటర్ చేయబడే) లక్ష్యాలను తెలుపండి ? మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రపు 10వ మరియు 11వ పంచ వర్ష ప్రణాళికలలో వనరుల కేటాయింపు తీరు తెన్నులను వివరించండి.

**లేక**

(ఆ) 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఆంధ్ర ప్రదేశ్ చేపట్టిన వ్యూహము యొక్క ప్రధాన అంశములను వివరించండి ?

## SECTION III

## భాగము III

**11.** (a) Discuss the growth and structure of small and tiny sector establishments in Andhra Pradesh on the basis of data of the $6^{th}$ Economic Census.

**OR**

(b) Discuss the nature of functioning of Aadhar enabled e-public distribution system (AePDS) in Andhra Pradesh in terms of purchase, transportation, storage, allotment and delivery of food grains.

(అ) 6వ ఆర్థిక గణన లోని గణాంకాల ఆధారముగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో చిన్న మరియు అతి చిన్న రంగములోని సంస్థల యొక్క వృద్ధి మరియు నిర్మితిని గురించి చర్చించండి ?

**లేక**

(ఆ) ఆహార ధాన్యాల కొనుగోలు, రవాణా, నిల్వ, కేటాయింపు మరియు సరఫరాల దృష్ట్యా, ఆంధ్ర ప్రదేశ్ లో ఆధార్ చే సశక్తమైన ఇ-ప్రజా పంపిణీ వ్యవస్థ (AePDS) యొక్క స్వభావాన్ని మరియు పని తీరు గురించి చర్చించండి ?

**12.** (a) Evaluate the trends in output and productivity of food and non-food crops in Andhra Pradesh (in the present 13 districts) since the year 2000 – 01. Also bring out the reasons for regional variations in productivity levels.

**OR**

(b) State and discuss the important features of the Handri-Neeva Sujala Sravanthi project and explain its role in meeting the water needs of the Rayalaseema Region.

(అ) 2000 – 01 సంవత్సరమునుండి ఆంధ్ర ప్రదేశ్ లో (ప్రస్తుత 13 జిల్లాలలో), ఆహార మరియు ఆహారేతర పంటల ఉత్పత్తి మరియు ఉత్పాదక ధోరణులు మూల్యాంకనము చేసి, ఉత్పాదకత విషయములో ప్రాంతీయ వ్యత్యాసాలకు కారణములు తెలియచేయండి ?

**లేక**

(ఆ) హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకపు ముఖ్య అంశాలను తెలిపి, రాయలసీమ ప్రాంతపు నీటి అవసరాలను తీర్చడములో, ఆ పథకపు పాత్రను వివరించండి ?

13. (a) Examine the present state of microfinance in Andhra Pradesh in the backdrop of its earlier crisis.

**OR**

(b) "An efficient power sector is essential for growth and poverty reduction." In light of the above statement, discuss the impact of reorganization of the State on its power sector and the steps initiated by the A.P. State Government to address the issues of the power sector.

(అ) ఇదివరకటి సంక్షోభము నేపధ్యములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో సూక్ష్మ విత్త (మైక్రో ఫైనాన్స్) రంగపు స్థితిని పరిశీలించండి ?

**లేక**

(ఆ) "వృద్ధిని సాధించడానికి మరియు పేదరికాన్ని తగ్గించడానికి సమర్ధవంతమైన విద్యుత్ రంగము ఎంతో అవసరము." పై ప్రకటన దృష్ట్యా, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రంగముపై రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ యొక్క ప్రభావాన్ని చర్చించి, విద్యుత్ రంగ సమస్యల పై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన చర్యలను వివరించండి ?

14. (a) Discuss the objectives, complementary components and the importance of node-centric development of Phase-I of the East Coast Economic Corridor.

**OR**

(b) "The main aim of Andhra Pradesh State Mineral Policy is to serve as a guiding force to translate the State's mineral potential into reality with eco-friendly and sustainable mining." Discuss.

(అ) తూర్పు తీర ఆర్థిక కారిడార్ యొక్క మొదటి దశ లక్ష్యాలు, పూరక భాగాలు మరియు నోడ్ కేంద్రక అభివృద్ధి గురించి చర్చించండి ?

**లేక**

(ఆ) "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఖనిజ విధానము యొక్క ప్రధాన ఉద్దేశ్యము, రాష్ట్రములోని ఖనిజాల లభ్యత సంభావ్యతను, పర్యావరణ స్నేహ పూర్వక మరియు సుస్థిర గనుల తవ్వకముగా చేయడానికి ఒక మార్గదర్శక శక్తిగా ఉపయోగపడటమే." చర్చించండి.

**15.** (a) State the important features of the Infrastructure Mission of Andhra Pradesh and discuss its role in Vision 2029.

**OR**

(b) Explain the details of the "Arogya Raksha" scheme started by the Government of Andhra Pradesh. Also compare the scheme with other health insurance schemes of Andhra Pradesh.

(అ) ఆంధ్ర ప్రదేశ్ మౌలిక సదుపాయాల (అవస్థాపనావసరుల) మిషన్ యొక్క ప్రధాన అంశములను తెలిపి, విజన్ 2029లో దాని పాత్రను వివరించండి ?

**లేక**

(ఆ) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రారంభించిన "ఆరోగ్య రక్ష" పథకము గురించి వివరించండి మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు ఇతర ఆరోగ్య బీమా పథకాలతో పోల్చండి ?